BHARATH SAMACHAR DIGITAL

28, నవంబర్ 2025, శుక్రవారం భారత్ సమాచార్

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



భారత్ సమాచార్, మంచిర్యాల జిల్లా: తాండూర్ మండలంలోని గోపాల్ నగర్ గ్రామానికి చెందిన సుమారు 30 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎండీ ఈసా, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.కార్యక్రమంలో పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పట్టం విష్ణుకళ్యాణ్,యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎండీ జుబైర్,ముదిమాడుగుల సురేష్,టౌన్ ప్రెసిడెంట్ శ్రీధర్,మాజీ ఉపసర్పంచ్ ఆదాం ఖాన్,ముస్కె సాగర్,సమ్మిరెడ్డి,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

© 2025 Bharath Samachar